ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న తాంసి గ్రామస్తులు

తాంసి, ఫిబ్రవరి 2 : తాంసి గ్రామస్తులు శుక్రవారం నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ నాగేశ్వర ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు రజనీకాంత్ రెడ్డి, నాగా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

రమాబాయి జయంతిని విజయవంతం చేయాలి

పోస్టర్ విడుదల చేస్తున్న మాజీమంత్రి జోగు రామన్న

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : ఆదిలాబాద్ లోని కైలాస్‌నగర్ అశోక్ బుద్ధవిహార్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించే రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని మాజీమంత్రి జోగు రామన్న పిలుపునిచ్చారు. శుక్రవారం రమాబాయి అంబేద్కర్ మహిళా మండలి సభ్యులతో కలిసి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు. వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు తుల్జాపూరే శోభ, సభ్యులు బేబి బాయికానిందే, అరుణ, సులోచన, కౌన్సిలర్ ఆవుల వెంకన్న, నాయకుడు దమ్మపాల్ పాల్గొన్నారు.

విద్యలో సామర్థ్యాన్ని పెంచాలి

ప్రాజెక్టు వర్క్‌ను పరిశీలిస్తున్న కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ప్రకాశ్

ఇచ్చోడ, ఫిబ్రవరి 2 : విద్యార్థులు విద్యలో సామర్థ్యాన్ని పెంచాలని రాయిగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు విజయ్ ప్రకాశ్ అన్నారు. శుక్రవారం ఫకీర్‌నాయక్ పేట్ గ్రామంలోని గిరిజన పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. విద్యార్థులు చదవడం, రాయడం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు రాబట్టేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు చేసిన ప్రాజెక్టు వర్క్‌ను పరిశీలించారు. సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు అమోఘం

- ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్
- పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ సన్మానం



నార్నూర్ : మాన్కాపూర్ పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్

నార్నూర్, ఫిబ్రవరి 2 : గ్రామాలాభివృద్ధిలో సర్పంచ్‌ల సేవలు అమోఘమని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్ అన్నారు. పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా మండలంలోని మాన్కాపూర్, ఎంపల్లి, నాగల్‌కొండ పంచాయతీ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన సభను శుక్రవారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, గ్రామపెద్దలు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఉపసర్పంచ్‌లు, మాజీ వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు రాథోడ్ సాహీందర్, జాదవ్ సునీత, రాథోడ్ గోవింద్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్‌లు రాయిసిడాం రూప్‌దేవ్, అజార్, జైతు, గ్రామపెద్దలు మెస్రం రూప్‌దేవ్, కొట్నాక్ నానాజీ, ఏత్మారావ్, సీతారామ్, దీపక్, కర్జు, శ్రీరామ్, ప్రభాకర్, రవీందర్, పంచాయతీ కార్యదర్శులు అనురాగ్, లవ్‌కుమార్, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.



భీంపూర్: గోనాలో మాజీ సర్పంచ్, పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

దేవులనాయక్‌తండాలో..

బోథ్, ఫిబ్రవరి 2 : దేవులనాయక్‌తండా గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులను శుక్రవారం గ్రామస్తులు సన్మానించారు. ఐదేళ్ల పాటు వారు చేసిన సేవలను గుర్తుకు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాథోడ్ సకారాం, రాథోడ్ ప్రశాంత్, ఎంపీటీసీ జాదవ్ సునీత, రోహిదాస్, కార్యదర్శి రాకేశ్, బాబురావు, అనిత, కమలాబాయి, గంగుబాయి, సుదర్శన్, సుగుణ బాయి. రాంకిషన్‌నాయక్, మేర్సింగ్‌నాయక్, ఇందల్‌నాయక్ పాల్గొన్నారు.

గోనాలో..

భీంపూర్, ఫిబ్రవరి 2 : గోనా గ్రామ మాజీ సర్పంచ్ ఎస్‌కే బాదర్, మాజీ ఉపసర్పంచ్, మాజీ వార్డుసభ్యులను శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పల్లెప్రగతి పనులను వారు సమర్థవంతంగా నిర్వహించారని కోఆప్షన్ సభ్యుడు జహూర్‌అహ్మద్ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సోనాల గ్రామ పంచాయతీలో..

బోథ్, ఫిబ్రవరి 2: సోనాల గ్రామ పంచాయతీలో పాలకవర్గ సభ్యులు పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చెట్లపల్లి సదానందం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సహకారంతో ఐదు సంవత్సరాలు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచగలిగామన్నారు. తమ పదవీ కాలంలో వారి తోడ్పాటు సహకారం మరువలేమన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి స్వామి మాజీ సర్పంచ్, పాలకవర్గ సభ్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామాయి గంగామణి, పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బోథ్ : మాజీ సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

బోథ్ : సోనాలలో సన్మానం పొందిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పారిశుధ్య కార్మికులు

ఉపకారవేతనాలకు గడువు పొడిగింపు

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : రాష్ట్ర ప్రభుత్వం 2023-24 విద్యా సంవత్సరానికి పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతనాల మంజూరుకు మార్చి 31వ తేదీ వరకు గడువు పొడిగించిందని డీఎస్సీడీవో భగత్ సునీతా కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇంటర్ అపైన చదువుతున్న విద్యార్థులు ఈపాస్ ఆన్‌లైన్‌లో ఫ్రెష్, రెన్యూవల్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న పత్రాలను జిల్లా కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఇతర వివరాలకు సెల్ నంబర్ 8886976630ను సంప్రదించాలని సూచించారు.

కుష్టు నివారణపై అవగాహన

నార్నూర్, ఫిబ్రవరి 2 : గాదిగూడ మండలం డొంగర్‌గావ్, చిత్తగూడ కొలాం సాటిలైట్ పాఠశాలలో పీహెచ్‌సీ వైద్య సిబ్బంది కుష్టు నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో పవార్ రవీందర్ వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బోథ్, ఫిబ్రవరి 2 : ధన్నూర్(బీ) గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు జక్క రాంరెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను శుక్రవారం బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పరామర్శించారు. ఆయన వెంట జగన్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, భూమేశ్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : ఆదిలాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజినీర్ తిరుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ బంగారిగూడ ఫీడర్ మరమ్మతుల నిమిత్తం ఆదిలాబాద్ మండలం బంగారిగూడ, పిప్పల్‌ధరి, అంకోలి, సాత్నాల సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే 33కేవీ రాంపూర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. రాంపూర్, జీఎస్ నగర్, తాంసి, పొన్నారి, తలమడుగు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఏఐటీయూసీ సమావేశం

ఇచ్చోడ, ఫిబ్రవరి 2 : కార్మికుల సమస్యల పరిష్కారానికి మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయంలో శనివారం ఏఐటీయూసీ సమావేశం నిర్వహించనున్నట్లు మండల కార్యదర్శి కల్లెపల్లి గంగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి విలాస్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

విద్యతోనే ఆడపిల్లల ప్రగతి

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : విద్యతోనే ఆడపిల్లలు అన్ని రంగాల్లో ప్రగతి సాధించగలుగుతారని మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడ గ్రామంలోని ఆశ్రమ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. బాల్యవివాహాలు, ఫోక్సో యాక్ట్, హెల్ప్‌లైన్ నంబర్లు, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత నిపుణుడు నిఖిల్ మాట్లాడుతూ ఆడపిల్లలకు సంబంధించిన సుకన్య సమృద్ధి యోజన , ఆడపిల్లలు పొదుపు ఎలా చేయాలి ఆర్థికంగా ఎలా ఎదగాలే విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి

ప్రత్యేకాధికారుల నియామకం

బోథ్, ఫిబ్రవరి 2 : మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందూర్, కరత్వాడ, మందబొగూడ, నక్కలవాడ, పట్నాపూర్‌కు మండల వ్యవసాయాధికారి వెండి విశ్వామిత్ర, బాబెర, చింతగూడ, కంటెగాం, కేశవ్‌గూడ, లంబాడితండా, మర్లపెల్లి, నిగిని, వజ్జర్‌కు మండల పంచాయతీ అధికారి ఎం మహేందర్ రెడ్డి, ధన్నూర్(బీ), బిర్లగొంది, కుచులాపూర్, పిప్పల్‌ధరికి తహసీల్దార్ ఏ సుభాష్‌చందర్, బోథ్, కన్గుట్ట, నాగాపూర్‌కు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీ సుశీల్ రెడ్డి, చింతల్‌బోరి, దేవులనాయక్‌తండా, ఘన్‌పూర్, గుర్రాలతండా, గుట్టపక్కతండా, పార్డీ(బీ), సొనాలలకు ట్రైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ విభాగం అధికారి హమీద్, కోటా(కే), పొచ్చెర, సాకెరకు మండల పరిషత్ సూపరింటెండెంట్ డీ రాజేశ్వర్, కౌర(బీ), పార్డీ(కే), సాంగ్విలకు ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ సూరజ్‌ను నియమించారు. వీరిలో కొంత మంది బాధ్యతలు స్వీకరించారు.

శ్రీ జయశంకర్ మిశ్రా మహారాజ్ పర్యటన



పోస్టర్ విడుదల చేస్తున్న సభ్యులు

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : గుడిహత్నూర్ మండలం మేకలగండి గ్రామంలో మానవ మందిర్‌ను శ్రీ జయశంకర్ మిశ్రా మహారాజ్ ఈ నెల 3వ తేదీన సందర్శించనున్నట్లు మున్సిపల్ మాజీ చైర్మన్ దిగంబర్‌రావు పాటిల్, దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథలు, దివ్యాంగులకు మానవ మందిర్ నిర్వాహకుడు పిప్పల సుధాకర్ అందిస్తున్న సేవలను పరిశీలించేందుకు శ్రీ జయశంకర్ మిశ్రా మహారాజ్ రానున్నారని తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో దుర్గం ట్రస్ట్ సభ్యులు మహేందర్, కావేటి మోహన్, రఘునాథ్, సూరజ్, శ్రీకాంత్, శ్రీనివాస్, గణేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

తెలుగులో ఉచిత ఖుర్ఆన్ కొరకు
ఫోన్ చేయండి
1800 572 3000
సమస్యలన్నిటికీ పరిష్కారం
దైవసందేశం ద్వారానే సాధ్యం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చీరాల జిల్లాలో గురువారం నిర్వహించిన జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారని తెలంగాణ షూటింగ్ బాల్ సంఘం అధ్యక్షుడు సాయిని రవికుమార్, కోశాధికారి హరిచరణ్ తెలిపారు. జాతీయ స్థాయి సబ్ జూనియర్ విభాగంలో తెలంగాణ జట్టు ప్రథమ స్థానం సాధించిందని అందులో జిల్లాకు చెందిన విజయ్, వంశీ బంగారు పతకాలు, జూనియర్ బాలుర విభాగంలో సేహవార్ గణేశ్, మున్నా, మధుకర్ వెండి పతకాలు సాధించారని పేర్కొన్నారు. అలాగే బాలికల సబ్ జూనియర్ విభాగంలో తెలంగాణ జట్టు తృతీయ స్థానం సాధించిందని ఇందులో జిల్లాకు చెందిన సింధుజ, వైష్ణవి, సహిస్తా, అక్షయ, రక్షిత పతకాలు సాధించారని తెలిపారు. క్రీడాకారులను డీఈవో ప్రణీత, ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలురి గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి పార్థసారథి, జిల్లా టేబుల్‌టెన్నిస్ సంఘం అధ్యక్షుడు రాష్ట్ర పాల్ అభినందించారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 2: బంగారిగూడలోని జన శిక్షణ సంస్థాన్ కేంద్రంలో మహిళా సాధికారత కేంద్రం, సఖీ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ యశోద, సఖీ కేంద్రం నిర్వాహకులు సరస్వతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో, మిషన్ శక్తి, సుకన్య సమృద్ధి యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ట్రైనర్ మమత, మహిళలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 2 : తలమడుగు మండలం పల్సి(బీ)తండాలోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శుక్రవారం లభ్యమైంది. గ్రామానికి చెందిన సంతోష్ కట్టెల కోసం అటువైపు వెళ్లగా ఉరేసుకొని ఉన్న వ్యక్తిని చూసి భయాందోళనకు గురయ్యాడు. వెంటనే స్థానికులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మృతుడు చాలా రోజుల క్రితం ఉరేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

ఇచ్చోడ, ఫిబ్రవరి 2: కామగిరి గ్రామానికి చెందిన నక్కల నారాయణ రెడ్డి ఎద్దు బోరిగామ గ్రామ పంచాయతీ పరిధిలోని వ్యవసాయ భూమిలో శుక్రవారం గడ్డి మేస్తుండగా విద్యుత్ తీగలకు తగిలి మృతి చెందింది. ఎద్దు విలువ రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

ఇంద్రవెల్లిలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 2 : ఇంద్రవెల్లిలో ఎన్నికల ముందు ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సిడాం సాయికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం భవనంలో ఆదివాసీ నిరుద్యోగుల ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న బ్యాగ్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కిశోర్, రవీందర్, అశోక్, అజయ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

రక్తహీనత నిర్మూలనకు చర్యలు

విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రాజమణి

నార్నూర్, ఫిబ్రవరి 2 : విద్యార్థుల్లో రక్తహీనత నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైద్యాధికారులు రాజమణి, మనోజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలికల పాఠశాలలో ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్య సిబ్బంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి హిమోగ్లోబిన్ పరీక్షించారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ప్రధానోపాధ్యాయుడు జాదవ్ విఠల్, వార్డెన్ వనిత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అందుబాటులోకి కేజీబీవీ

కొనసాగుతున్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణ పనులు

భీంపూర్, ఫిబ్రవరి 2 : భీంపూర్‌లో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.3.50 కోట్లు మంజూరయ్యాయి. భీంపూర్ శివారులోని విశాల స్థలంలో ఈ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. పనులు చివరి దశలో ఉన్నాయని ఇంజినీరింగ్ అధికారులు చెబుతున్నారు. శాశ్వత భవనం లేక కొన్నేళ్లుగా ఈ విద్యాలయం ఆదిలాబాద్‌లో కొనసాగుతున్నది. వచ్చే విద్యాసంవత్సరం మండలంలోని 26 పంచాయతీలు, అనుబంధ గ్రామాలకు చెందిన బాలికలు భీంపూర్ కేజీబీవీలోనే చదువుకునే అవకాశం కలుగుతుంది.

ప్రవేశాల కోసం సీవోఈ పరీక్ష

సోన్, ఫిబ్రవరి 2: సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 4న పరీక్ష నిర్వహిస్తున్నట్లు కోఆర్డినేటర్ సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించే ఈ పరీక్షకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

వ్యర్థం..అనర్థం..!

- మాంసం వ్యర్థాలు మార్కెట్ ఆవరణలో పారబోత
- దుర్వాసనతో ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు

నార్నూర్ మార్కెట్ యార్డులో వేసిన మాంసం వ్యర్థాలు

నార్నూర్, ఫిబ్రవరి 2 : మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డు గోదాం పరిసర ప్రాంతంలో మాంసం నిర్వాహకులు వ్యర్థాలను పారబోస్తున్నారు. దీంతో మార్కెట్ చుట్టూ పక్కల ఉన్న ప్రజలు దుర్వాసనను భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. పశువులను వద్దించిన వ్యర్థాలు ప్రాంగణంలో పడేయడంతో కంపు కొడుతున్నాయి. పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. మార్కెట్ యార్డు గోడను పగలగొట్టి వ్యర్థాలు పడేయడం, పశువుల చర్మాన్ని ఆరాబెట్టడం, పశువులను కట్టేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఈ పరిస్థితి మార్కెట్ శాఖ అధికారుల ఎదుట కనిపిస్తున్నా పట్టించుకోవడం లేదు. మార్కెట్ యార్డుకు ధాన్యం విక్రయించేందుకు వచ్చే రైతులు దుర్వాసన వెదజల్లుతుండడంతో భరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మార్కెట్ శాఖ అధికారులు వ్యర్థాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

గిడ్డంగి వైనుక వైపు కట్టేసి ఉన్న పశువులు